Reg No. M. 3152.

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 5 సంచిక 24. | నెల్లూరు - 22-2-35 - శుక్రవారము. | సం॥చందా 4-0-0.

## కొరడా దెబ్బలు.

(విమర్శకుడు)

రఘునాథరెడ్డిగారు వెనుక అసెంబ్లీ ఎలక్షనులో "కాంగ్రెసువారు రెడ్డినెవరినైనా పెట్టుంటే నేమంతా పనిచేసియుందుము" అన్నారట. మరి ఈసారెందుకో కాంగ్రెసువారు పెట్టిన రెడ్డికి పోటీగా తాను నిలబడడం? స్వార్థకాంక్షులకు సమయానికి తగ్గ సమాధానాలు కుదర్తవి గాని ప్రజలు ఈ బురిడీలకు లొంగుతారా?

* * *

మొన్న ఢిల్లీలో జరిగిన జమీందారుల కాన్ఫరెన్సు తీర్మానాలు వారి చిత్తవృత్తిని బట్టే ఉన్నాయి. ఉడుముభావ మాదిరి వెనక్కు నడిచే స్వభావము వీరిది. ఈ మహాసభకు బొబ్బిలి రాజాగారుకూడ పోతూ సయాం బియ్యాన్నిగూర్చి ఢిల్లీ దొరతనంతో మాట్లాడడానికి పోతున్నాడని రైతుల చెవులకు నిస్తంత్రీవార్త ద్వారా వినపడింది. ఎకరాకు 35/- లు గుంజి రైతును కూటికి గుడ్డకు దూరం చేసే ఈ ప్రభువు సయాంబియ్యం ఏ విట్లోబడితే వీరికేం? వెనుక వెంకటగిరి కుమారరాజాగారు ఆస్ట్రేలియాకు పోలో గుఱ్ఱాల కోసరం పోతుంటే అక్కడి పరిపాలనా విధాన్ని స్టడీచేయడానికి పోతున్నాడని పత్రికల్లో ప్రకటన చేయించారు. అలానేవుంది ఈ బొబ్బిలిరాజా ఢిల్లీప్రయాణ భేరీ నినాదం.

* * *

పిఠాపురము యువరాజుగారు వెనుక మాడరన్ రివ్యూలో జమీన్‌దార్ల భావి స్థితినిగూర్చి ఒక చక్కని వ్యాసం లిఖించి జమీందార్లందరిచేత పాడిపిస్పృతిని భయపడిపోయినట్లున్నది మళ్లీ నోరు మెదపలేపాపం! వీరి పరోపదేశ పాండిత్యం తన స్వంతరయితుల విషయంలో ఎందుకు ఉపయోగ పడటంలేదో? "తన పుత్రునివిద్య వెంపు .....తన పెరటిచెట్టుమందును" అన్నట్టు వృథా అయిందా? నష్టమొస్తుంది గనుక స్వంతవిషయాల్లో జోక్యమెందు కనుకున్నారా?

* * *

మదారిసు మల్లయ్యగారి మరణంతో ఖాళీపడ్డ సీటుకు రామదాసు పంతులుగారిని నియమిస్తే బాగుండేది. వెంకటాచలం శెట్టిగారికంటే ఏం తీసిపోరు. ఏమాత్రమైనా వీరికి అవకాశ మివ్వకుండడం అంత స్వారస్యం గాలేదు.

* * *

## నెల్లూరు బ్యాంకి ఎలక్షన్

నెల్లూరు కోఆపరేటివ్ బ్యాంకి ఎలక్షను చిత్రంగానే జరిగింది. రెండు పక్షాలవారు లోపలెట్లున్నా ఏకముఖంగా పనిచేసింది ఈ యొక్క విషయంలోనే!

ఇందుకూరుపేట యూనియన్ నుండి కాకుటూరు సుందరరామిరెడ్డిగారు వచ్చియుండక పోయిన లోపం కంటియుండగనే; ప్రత్యక్షమైంది "వెనుక చింతించుట వెర్రితనము"

కోఆప్షన్ జరిగిన తక్షణమే కే. ల. రెడ్డిగారు ఏ. సి. రెడ్డిగారల రహస్య సంభాషణల అంతరార్థం ఇ. సి. మెంబర్ల ఎలక్షన్లో బైటబడ్డది.

ఏ మరత్తులేకనే కే. ల. రెడ్డిగారు ఈ పార్టీకి ఓటు చేస్తాడన్నమాట చివరలో మారిపోవటం ఎలక్షన్ జిత్తుల్లో చేరదనే అనుకుందామా?

ముత్తుకూరు యూనియన్లో డి. వి. ఆర్. చేత రాజీనామా పెట్టించిన రహస్యం ఇ. సి. మెంబర్ల ఎన్నికలో డైరెక్టర్లు 6 గురు కట్టుగట్టడంతో తేలిపోయింది.

దశయ్యకు ఆత్మీయులనుకొన్న ఏ. సి. రెడ్డి, సంజీవిశెట్టి, శంకరరెడ్డి వగైరాలు పదుగుపాటి రెడ్డిని ఇ. సి. కి తీసుకోవాలని కట్టుగట్టడం దశయ్యకు తెలియకపోయినా, లోకం నమ్మటంలేదు.

గోపాలరెడ్డి పార్టీ మైనార్టీలో ఉండాలనేదే దీనిరహస్యం. ఈప్లాను బి. ఆర్. గారిది.

ఎలెక్షన్లో అనుభవంలేని గోపాలరెడ్డిగారు దీన్ని చివరదాకా గమనించక పోవడం కాంగ్రెసువారి బోళాబాయి తనాన్ని ప్రకటిస్తుంది.

దశయ్య తన పలుకుబడిలో ఉండాలనుకొన్నాడు గోపాలయ్య. తన పలుకుబడిలో ఉండాలనుకొన్నాడు బి. ఆర్. ఆర్. చివరకు కౌన్సిలు అధ్యక్షుడి ప్లానే గెల్చింది. "కపట సూత్రధారి మురారి" అన్నట్లు జరిగింది.

ఈనాటకంలో ఏ. సి. రెడ్డి, కోదండరెడ్డి, పాత్రాభినయం కళంకితంగానే పరిసమాప్తమైంది. దీన్ని తీర్పునిలోటు పశ్చాత్తాపాన్ని అనుభవించిన దశయ్య నెత్తికి చుట్టడం న్యాయమే! ఏ. సి. రెడ్డిగారికి కారణాలు దొరకతవి గాని, కోదండరామిరెడ్డిగారి కేమిదొరకతవి? వీరిచర్య మాత్రం మనము వదలినా సింహపురి చరిత్రకారుడు సువర్ణాక్షరాలతో లిఖిస్తాడు భావ్యాభివృద్ధికి ఆటంకదాయకంగా.

ఉస్మాన్ సాహెబ్ గారిచేత నూతన భవనం తెరిపించాలనుకొన్న విశ్వనాథరావుగారు భగ్న మనోరథులైనారు. తానుండకపోయినా తనపార్టీ వార్ని గెలిపించాముగదా యన్న సంతోషం రేబాల సోదరునికి కల్గింది. 1935 లో గూడ మన జాతకం విజయ సూచకంగానే ఉందనుకొన్నాడు బి.ఆర్. గారు. మిత్రునిపని తీరింది చివరదాకా మెజార్టీతోనే ఉంటాడనుకొన్నాడు ఏ. సి. రెడ్డిగారు. ఏపార్టీ ఎట్లాపోతేనేం, తన ఉపాధ్యక్షస్థానం తనకు దక్కింది, ప్రజలేమనుకొంటేనేం అనే ఆనందం కల్గింది కోదండరామిరెడ్డిగారికి. అనుకున్నది అనుకున్నట్లు జరక్క విజయవంతంలో విషాదాంతం జొరపడ్డందుకు మనోసంకటం పాలైనారు నెల్లేటి రెడ్డి, గోపాలరెడ్డిగార్లు. తాను గెల్చానన్న సంతోషంకంటె మిత్రుల స్నేహము చిన్నబోయిందే అన్నభావం మనస్సులో మారిది దశయ్యకు. దేనుడు మన మాట మనకు దక్కించాడు ఎడిటరు శిష్యు దక్కిస్తాడో లేదోనని హృదయాందోళనంతో పగలు రాత్రులు గడుపుతున్నాడు అప్పారావుగారు. ఏ ప్రెసిడెంటు వచ్చినా మన పనికి మనకు విరామం లేదనుకొన్నారు బ్యాంకిస్టాఫ్. రెండు రోజులు దశయ్యగారి స్వప్నాల్లోనే ఈ కథ తీరిపోవడం విచారకరంగానే ఉండిపోయి నాటకానికి ఏ సంబంధంలేని ప్రేక్షక బృందానికి.

ఓం శాంతి శ్శాంతిః

—ఒక ప్రేక్షకుడు.

---

మదారిసు లోకలుబోర్డు, మున్సిపాల్టీల సవరణచట్టము కౌన్సిలులో ప్రవేశపెట్టబడింది. దీని ఉద్దేశం అన్నిజిల్లాలు ఒకమాటు ఎలక్షనుకు రాకుండా తమ యిష్టప్రకారం గూర్పింగు చేసి జస్టీసు రాజ్యాన్ని ప్రజలనెత్తిన ఇంకాకొంతకాలం రుద్దడానికి బొబ్బిలిదొర వేసినప్లాను. యీమధ్య ప్రభుత్వం విముఖంగా ఉందని ఆపినట్టు వదంతి పుట్టింది. కాని క్రొత్త యెన్నికల్లో జిల్లాబోర్డుల పెత్తనం జస్టీసుచేతుల్లో ఉండాలంటే యీలాటి కుంభకోణాలు ఎన్నో చెయ్యాలనిసమాధానం చెప్పి కాబోలు తిరుగా యీపట్టాన్ని దింపారు. దీని మూలాన ఈ సంవత్సరం ఎన్నికలు జరగాల్సిన నెల్లూరు వగయిరా జిల్లాలు 1937 వరకు నిదరతాయి. జస్టీసు పతాకాలు యిందుమూలాన జిల్లాబోర్డు భవనాలమీద యింకా కొంతకాలం ఎగిరి. కాంగ్రెసు ఆధిపత్యం వస్తుందనే భయము చేతనే బొబ్బిలిదొర యీ నానావిధాలానికి పూనుకుంటున్నాడు. కాని ఎంతకాలం యీ ఆటలు సాగిస్తాడో చూస్తాం!

## నమ్ము, నమ్మకపో—

లండను పోస్టాఫీసులో దినివారి 3370 మూటలు మైలుటపా, అవరేజిమీద 11,500 సంచుల జాబులు పోతాయట. ఆఫీసులో 3500 మంది నౌకరులు కలరట.

* * *

భూమధ్య ప్రదేశమునుండి చంద్రునిమధ్య ప్రదేశానికి దూరము 238,857 మైళ్ళు.

* * *

ఇంగ్లండులోరాజు పార్లమెంటువారు ప్యాసుచేసినదాన్ని రద్దుచేయవచ్చు గాని గత 200 సంవత్సరాలలో ఒక మారైనను రద్దుచేయలేదు.

* * *

జరిగిన మహాసంగ్రామములో ఒక కోటిమంది చనిపోయిరి.

* * *

ప్రపంచములోకంతా చిన్నదై ½ మైలుపొడవు గల రైల్వేలైను వాటికన్ నగరమందు కలదు.

* * *

జర్మనీదేశములో కొయ్యనుండి చక్కెరతయారుచేయుచున్నారు.

* * *

## సి. ఆర్. రెడ్డికి పోటీలేదా?

చిత్తూరు.

స్వ. విలేకరి ఫిబ్రవరి 21 తేది.

చిత్తూరు బై ఎలెక్షన్లో కాంగ్రెసు అభ్యర్థి కట్టమంచి రామలింగారెడ్డిగారికి పోటీ వుండదనియు, వారికి పోటీగా నిలవ్వారనుకొన్న రఘునాథరెడ్డిగారు నిలువరనియు ఇచ్చట వదంతులు ప్రబలముగానున్నవి. రామలింగారెడ్డిగారికి బలం పూర్తిగా యున్నది. సి. రాజగోపాలాచారి, సాంబమూర్తి గారలు 27, 28 తేదీలలో ఈజిల్లాలో పనిచేయుటకు వస్తారట. 19 తేది రావలసిన గోపాలరెడ్డిగారు జ్వరంవల్ల రాలేకపోయిరట. తిరుత్తని, తిరుపతి, కాళహస్తి, చిత్తూరు ప్రాంతాలలో రామలింగారెడ్డిగారికే హెచ్చుబాగున్నది. సునాయాసముగా కాంగ్రెసు అభ్యర్థి గెలువగలరని ఇక్కడి వారికియాశ.

# గోవాడలో పశుప్రదర్శనము – సంత

మహాశివరాత్రి 3—3—35

—(o)—

తెనాలితాలూకా గోవాడ గ్రామమున మహా శివరాత్రి ఉత్సవ సందర్భమున పశు ప్రదర్శనము జరుపబడును. అందు ఈక్రింది నిబంధనల ప్రకారము అర్హమైనవానికి యీక్రింది బహుమతులొసంగబడును.

బహుమతులు.

మొదటి తరగతికి చెందిన ఎద్దునకు వెండిగంట

రెండవ తరగతికి చెందిన ఎద్దునకు వెండిగిల్టుగంట

మొదటి తరగతికి చెందిన ఆవునకు వెండిగొలుసు

రెండవ తరగతికి చెందిన ఆవునకు వెండిగిల్టుగొలుసు

మొదటి తరగతికి చెందిన కోడెదూడకు వెండిమువ్వ

రెండవ తరగతికి చెందిన కోడెదూడకు వెండిగిల్టు మువ్వ

వరా:—బహుమతుల నిర్ణయములో పట్టు, నడక, బలము, అందము, చార మొదలగు గుణములు గమనింతురు.

తోళ్లు, నార పరిశ్రమలు.

పశువుల కలంకారముగాను వ్యావసాయిక పరికరములకుగాను వాడబడు తోళ్లు, నార పరిశ్రమల ప్రదర్శనము జరిపి అందు శ్రేష్ఠమైన వానికి వెండి పతకములు బహుమతు లొసగుదురు.

చెప్పులకు - వెండి, ఆరె, కత్తి బహుమతు లొసగబడును. జాతీయ చర్మ పరిశ్రమలకే ప్రదర్శనమున స్థానము కల్పింపబడును.

వసతులు.

ప్రదర్శనమున పాల్గొను పశువులకు ప్రత్యేకముగ వేయబడు పాకాలలో వసతులు కల్పింపబడును. పశువులకు కుడితి, మేత, మొదలగునవి కమిటీవారే ఏర్పాటు చేయుదురు.

సంతే.

ప్రదర్శనమునందు పశువుల నమ్ముకొనుటకు వసతులు కల్పింపబడును. బండ్లు, నాగళ్లు, రాట్నములు మొదలైన వ్యవసాయిక పరికరములకు కూడ సంతలో నమ్ముకొనుటకు ప్రవేశ మొసగబడును.

తోళ్ల సాఫులకు ప్రత్యేకముగ గదులు ఇవ్వబడును. (జాతీయ చర్మ పరిశ్రమలకే)

ప్రవేశ రుసుము

పశువులకు 0-4-0 బండ్లకు 0-4-0

నాగళ్లకు 0-1-0 తోళ్లసాపునకు 0-4-0

రాట్నములకు ప్రవేశరుసుము లేదు.

ప్రేక్షకులకు టిక్కట్టు 0—9—6

డెలిగేట్ టిక్కటు 0—4—0

ప్రదర్శనోద్దేశములు

నేటి రైతు పశుపోషణమున తగినంత శ్రద్ధ వహించుటలేదు. దానికి రైతు ఆర్థిక స్థితిగతులు కొంతవరకు కారణభూతములే. వ్యవసాయమునకు ముఖ్యమగు పశు సంపద చక్కగా నున్ననేగాని రైతు సర్వతోముఖముగ అభివృద్ధి నందజాలడు. పశువులతో రైతు దొడ్డి కళకళ లాడుచున్నపుడే రైతున కానందము. అన్నివిధముల పశుపోషణలలో రైతును ప్రోత్సాహపరచుటయే మాప్రదర్శనములోని ముఖ్యోద్దేశమని క్లుప్తముగ సోదర రైతులకు మనవిచేయుచున్నాము.

సంతే.

రైతు పశువులను, వ్యావసాయిక పరికరములను సంపాదించుకొనుటకు చాల చిక్కులు పడుచున్నారు. ఎంత తిరిగినను సరియైన పశువు, తగిన పరికరములు వానికి లభించుటలేదు. రైతాంగపరిదర్శనము —సంత లేకుండుటయే దానికి కారణము. అట్టి కొఱతను తీర్చి రైతునకు కావలసిన వ్యవసాయిక పరికరముల నందుబాటులో చేయుటయును అప్పుడప్పుడ నటువంటి సంతల నేర్పాటుచేయ ప్రోత్సహించుటయును మేము సంత నేర్పాటు చేయుటలో ముఖ్యోద్దేశములు.

విజ్ఞప్తి.

పశువులను బాగుగా మేపి, ప్రదర్శనమునకు తీసికొనివచ్చి, పశుపోషణలో సోదరరయితులను కూడ ప్రోత్సహింప మా రైతుసోదరులను కోరుచున్నాము. వ్యావసాయిక పరికరములను, జాతీయ చర్మ పరిశ్రమలను ప్రదర్శనమునకు గొనివచ్చి, జాతీయ పరిశ్రమల వ్యాపింపజేయు సోదర చర్మకారులను ప్రోత్సహించుచున్నాము.

మా యీ ప్రయత్నమునకు సర్వవిధముల తోడ్పడి జయప్రదముగా సాగించుటకు సర్వజనుల నర్థించుచున్నాము.

సభలు.

యీ ప్రదర్శనముతోబాటు రైతుమహాజనసభను రైతాంగ ప్రత్యేకసభలను జరుప దలచితిమి.

రైతు పతాకోత్సవము జరుపబడును.

పతాకచిహ్నము— అరకదున్ను రైతు

ఈమహాసభకు శ్రీగద్దె రంగయ్యనాయుడుగారు అధ్యక్షులుగా నుందురు.

ఆలపాటి సూర్యనారాయణ చౌదరి,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

తుమ్మల సూర్యనారాయణ చౌదరి,
కార్యదర్శి.

రైతాంగ ప్రదర్శనసంఘము, గోవాడ.


## కలరా

భీతినొందకుడు! భీతినొందకుడు!!

మాయొక్క "విషూచీ విధ్వంసినీ, కర్పూరసారము" అను నీ రెండు ఔషధములను కలరా తగిలిన వెంటనే వాడినచో ఒకటి రెండు మోతాదులతోనే వాంతి భేదులను నిలిపి ప్రాణాపాయమునుండి కాపాడును.

ప్రాణరక్షణకై ప్రతి యింటియందొక సెట్టు నుంచుడు.

నేత్ర రోగములకై మీరు భయపడనేల?

విశ్వనాథం సుబ్బరామ వైద్యగారిచే కంటి కలకలు, పొరలు, చుక్కలు, దురదలు, దుర్మాంసములు, రేచీకటి, మొదలగు కంటి వ్యాధులను, అంజన, తర్పన, ఆశ్చ్యోతన, లేపన, నస్య, శిరోవస్తి, క్షారవాది, చికిత్సా విధానములచే త్వరగా కుదుర్చుకొనుడు.

ప్రతి ఉదయము 8 గంటలకు బ్రాంచి వైద్యశాలవద్ద వైద్యగారి సలహా పొందుడు.

విశ్వనాథం సుబ్బరామయ్యగారి నిరీక్షణక్రింద శాస్త్రీయముగా తయారైన ఆయుర్వేద ఔషధములు సరసమైన వెలలకు మావద్ద లభించును.

| | |
|---|---|
| వంట ఔషధములు | అంజనములు |
| కజ్జలి ఔషధములు | లేహ్యములు |
| ఆసవారిష్టములు | భస్మములు |
| క్వాథచూర్ణములు | తైలములు |

### విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల

హెడ్డాఫీసు కోవూరు

బ్రాంచి ట్రంకురోడ్డు, నెల్లూరు.

## గుండాల వెంకటసుబ్బారెడ్డి

బంగారు వెండినగల వ్యాపారస్థ,

స్థాపితము (1918.)

చిన్నబజారు నెల్లూరు.

బంగారు వెండి నగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. కోరిన ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల నీమ కెంపులములతో నగలు తయారుచేసి యివ్వబడును.

## స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

## ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ (లిమిటెడు)

### మచిలీపట్టణము

1934 సంవత్సరములో జరిగిన వ్యాపారము రు 22,00,000

రెండవ వాల్యుయేషను బోనసు సాలుకు 1000-కి రు 15 లు.

మొదటివాల్యుయేషను బోనసు సాలుకు 1000-కి రు10లు మాత్రమే

నెల్లూరుజిల్లాకు ఆర్గనైజరుగా తన్నీరు కృష్ణమూర్తి గారిని నియమించినాము.

జిల్లా అంతటను మంచి కమీషనుపై పలుకుబడిగల సమర్థులైన ఏజంట్లు కావలెను.

వివరములకు వారికిగాని, హెడ్డాఫీసుకుగాని వ్రాసి తెలిసికొనవచ్చును.

లేదా వారితో స్వయముగా కలిసికొని మాట్లాడవచ్చును.

తన్నీరు కృష్ణమూర్తి బి.ఏ.
ఆర్గనైజర్,

యం. మంగయ్య, బి.ఎ., బి.యల్.,
కార్యదర్శి.

1048 తిప్పరాజువారివీధి, నెల్లూరు.

## డాక్టరు యం. రామయ్యగారి

### క్షయధు సంజీవి.

సంజు (డ్రాప్సీ), తిమ్మెరలు (బెరిబెరి), వచ్చు (పెరాలటిక్ పవర్ మన్ను) వ్యాధులు, హస్తపాదాది అంగములుగాని, ఉదర హృదయ, మూత్రపిండాది, మర్మస్థానాశ్రితమై, అనేక ఉపద్రవ సహితమైనను, పురాతనమైనను, నవీనమైనను రోగాదులకే గుణమునిచ్చును. ప్రథమ మోతాదు సేవించిన దాది మలమూత్రబద్ధముల మాన్పి, మూత్ర స్వేదము లధికపరచి ఆయాసము, హృత్ చలన రోగము హృదయ వేదనలు అజీర్ణమునతొలగించి, అన్నహితము, జీర్ణశక్తిని, నిద్రను వృద్ధిపరచి, దోషసామ్యమును, మంచిరక్తమును వృద్ధిపరచి ఒకవారము రోజులకే, సంజు, తిమ్మెరలును, మంత్రమువలె తగ్గించును. 4 వారములలో పూర్ణారోగ్యమును చేకూర్చును.

జ్ఞాపిక. గారెలమందు, పాలమందు, గోంగూరమందు వలె తాత్కాలికముగా తగ్గి మరల వచ్చునటువంటిదిగాదు.

ధరలు :— 1 వారం ఔషధం రూ 3-4-0
4 వారముల ,, ,, 12-0-0

వలయువారు:... డాక్టరు యం. కృష్ణయ్య,
భారత ఆయుర్వేద ఫార్మసి,
నవాబుపేట, నెల్లూరు.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు. జమీన్ రైతుప్రెస్, గాంధీపేట, నెల్లూరు.